క్లుప్తంగా

మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూ

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద మైనార్టీ లోన్స్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి సోమవారం ఎంపీడీఓ రామయ్య, బ్యాంక్ మేనేజర్ వివేక్‌కుమార్‌లు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మైనార్టీ లోన్‌ల కోసం మండలంలో 171 దరఖాస్తు చేశారన్నారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్, ఎంపీఓ భరత్ పాల్గొన్నారు.

దివ్యాంగుల రక్షణ చట్టం అమలు చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: దివ్యాంగుల రక్షణ చట్టం 2016ను పకడ్బందీగా అమలు చేయాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు కోట్ల గౌతం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కొత్తగా ప్రారంభించనున్న కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగుల శాఖా కార్యలయాన్ని కింది అంతస్తులో ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లలో దివ్యాంగుల శాఖ తరుపున లేఖ రాయాలని విజ్ఞప్తి చేశారు. చట్టం అమలు తీరును తెలియజేస్తూ తమకు నివేదిక ఇవ్వాలని అధికారులకు కోరారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనాల్లోని మొక్కలను సంరక్షించడంలో గ్రామంలోని ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. సోమవారం మండలంలోని ఇంద్రకల్, లచ్చిరాంతండాలోని ప్రకృతి వనాలను ఎంపీడీఓ గంగమోహన్ పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శులు భాస్కర్, వీరాచారి, క్షేత్ర సహాయకులు జంగయ్యలు ఉన్నారు.

చోరీకి యత్నం

వెల్దండ: మండలంలోని చెర్కూర్‌కి చెందిన భార్యభర్తలు ఇద్దరు బైక్‌పై వెళ్తుండగా తన సోదరికూడ వెంట వస్తానని చెప్పడంతో భార్యను జాతీయ రహదారిపై వదిలిపెట్టాడు. తన సోదరిని తీసుకొచ్చేందుకు ఆ గ్రామానికి వెళ్లాడు. అయితే గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పై వెళ్తూ మహిళ మెడలోంచి గొలుసును లాగే ప్రయత్నం చేశారు. ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కలవారు సదరు యువకుడిని వెంటాడేందుకు ప్రయత్నించగా దొరకలేదు. ఈ విషయమై ఎస్‌ఐ శ్రీనివాస్‌ను వివరణ అడగగా ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల అందజేత

కల్వకుర్తిరూరల్: ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ జైపాల్ యాదవ్ కోరారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అంతకు ముందు వెంకటాపూర్‌లో నిర్వహించిన బీరప్ప కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ గోవర్ధన్, సర్పంచ్ వెంకటేశ్ పాల్గొన్నారు.

ఘనంగా సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలు

కోడేరు: మండల కేంద్రంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. గిరిజనులు నృత్యాలతో బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోడేరు, పెద్దకొత్తపల్లి మండలాల ఎంపీపీలు కొండ వెంకటరాధ, ప్రతాప్‌గౌడ్, సర్పంచ్ లచ్చిరాంనాయక్, ఎంపీటీసీ భోజ్యానాయక్, సేవాలాల్ సంఘం మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, బస్తీరాంనాయక్ పాల్గొన్నారు.

కొల్లాపూర్: కోడేరు మండల కేంద్రంలో నిర్వహించిన సంత్‌సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలకు పట్టణం నుంచి మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు తరలివెళ్లారు.

వ్యక్తిపై కేసు నమోదు

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్‌కి చెందిన ఎంపీటీసీ చక్రవర్తిగౌడ్‌పై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. పెద్దాపూర్‌లోని ఈదుల చెరువు కబ్జాకు గురికావడంతో రెవెన్యూశాఖ, ఇరిగేషన్‌శాఖ అధికారులు చెరువుకు హద్దులను ఏర్పాటు చేశారు. ఈనెల 24న పెద్దాపూర్‌కి చెందిన చక్రవర్తిగౌడ్ ఈఏ తిరుపతినాయక్‌కు ఫోన్‌ద్వారా ఇష్టానుసారంగా తిట్టారు. అలాగే చెరువు హద్దులకు పాతిన కడీలను ధ్వంసం చేయడంతో ఏఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మహాసభల పోస్టర్ విడుదల

కొల్లాపూర్: మార్చి 1 నుంచి 3వ తేదీ వరకు మిర్యాలగూడలో జరగనున్న తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్లను సోమవారం కొల్లాపూర్‌లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌నాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు భాషానాయక్, చంద్రు నాయక్, సుభాష్, రవి, శ్రీకాంత్ ఉన్నారు.

కొల్లాపూర్ రూరల్: మండల పరిధిలోని ముక్కిడిగుండంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్లను గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయక్ విడుదల చేశారు. మార్చి 1నుంచి 3వరకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో రాష్ట్ర మూడవ మహాసభలు జరుగుతాయన్నారు.

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన



నార్లాపూర్‌లో విజ్ఞాన ప్రదర్శనలో మాట్లాడుతున్న ఏఎస్‌ఐ రామస్వామి గౌడ్

కొల్లాపూర్ రూరల్: మండల పరిధిలోని నార్లాపూర్, మొలచింతలపల్లి, ముక్కిడిగుండం, కుడికిల్ల, ఎల్లూరు చెంచుగూడెంలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ మేళాను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ రామస్వామి గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు మండల స్థాయి సైన్స్ ఫెయర్ మేళాను గ్రామిక వికాస కేంద్రం ప్రతినిధులు ఏర్పాటు చేయడం అభినందనీయన్నారు. సైన్స్ మేళా ద్వారా విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్‌లు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామిక వికాస కేంద్రం ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్యాడ్‌ల పంపిణీ..

తాడూరు: ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు దాతలందించే సహాయ సహకారాలను వినియోగించుకోవాలని ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ అధికారి తిరుపతయ్య అన్నారు. సోమవారం మండలంలోని సిర్సవాడ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు క్లాస్‌మేట్ క్లబ్ ఎల్బీ నగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్యాడ్‌ల పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన వ్యక్తి సదానందం సహకారంతో పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు దాతలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని లక్ష్యంతో చదువుకుని గోల్డ్‌మెడల్ సాధించే స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో క్లాస్‌మేట్ క్లబ్ వ్యవస్థాపకులు రాఘవేందర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి


కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తి టౌన్: మెడికో ప్రీతి మృతికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, విజయ్‌కుమార్, షాకీర్, శేఖర్, గోపాల్, బాలరాజు, దామోదర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన్ననూర్: మెడికల్ విద్యార్థిని ప్రీతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రణీత, ఎంపీటీసీ బాలమ్మ, సుజాత పాల్గొన్నారు.

కొల్లాపూర్: మెడికో ప్రీతి మృతిపై విచారణ జరిపించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తారాసింగ్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో ప్రీతి చిత్రపటానికి నివాళులర్పించారు.

వెల్దండ: మండల కేంద్రంలోని ఐక్యతా ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి వైద్య విద్యార్థి ప్రీతి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

అచ్చంపేట రూరల్: గిరిజన మెడికల్ విద్యార్థిని ప్రీతి మరణానికి కారణమైన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని యువసేన రాష్ట్ర అధ్యక్షుడు సింకారు శివాజీ, బీజేవైఎం నాయకులు డిమాండ్ చేవారు. సోమవారం అచ్చంపేటలో విద్యార్థులతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నివాళులర్పించారు.

అమ్రాబాద్: వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి సంతాపంగా సోమవారం రాత్రి ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

లింగాల: విద్యార్థిని ప్రీతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

కందనూలు: మెడికో ప్రీతి మృతికి సంతాపంగా సోమవారం జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి సంతాపం తెలిపారు.

ఉప్పునుంతల: మెడికో విద్యార్థిని ప్రీతి మృతికి సంతాపంగా ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొల్లాపూర్: ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వారు స్థానిక తహసీల్దార్ రమేష్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

కోడేరు ఎస్‌ఐని సస్పెండ్ చేయాలి

కోడేరు ఎస్‌ఐని సస్పెండ్ చేయాలని కోరుతూ సీపీఎం నాయకులు సోమవారం సీఐ యాలాద్రికి వినతిపత్రం అందజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన సీపీఎం సీనియర్ నాయకుడు నర్సింహ పట్ల ఎస్‌ఐ దురుసుగా ప్రవర్తించారని, ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలన్నారు.

అచ్చంపేట రూరల్: కోడేరు మండలానికి చెందిన సీపీఎం నాయకుడు నరసింహ పట్ల దురుసుగా ప్రవర్తించిన కోడేరు ఎస్‌ఐ నరేందర్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని అచ్చంపేట, బల్మూర్ మండలాల సీపీఎం కార్యదర్శులు మల్లేష్, శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆర్డీఓ కార్యాలయంలోని నాయబ్ తహసీల్దార్ రాములునాయక్‌కు వినతి పత్రం అందజేశారు.

కల్వకుర్తి: జిల్లాలోని కోడేరు ఎస్‌ఐ నరేందర్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీఓ రాజేశ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.

నట్టల నివారణ మందు పంపిణీ

తెలకపల్లి: జీవాలకు నట్టల నివారణ మందులు తాగించడంతో వ్యాధులు నయమవుతాయని జిల్లా పశువైద్యాధికారి జీవీ రమేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు తాగించారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెల 22 నుంచి సామూహికంగా గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మీ, పశువైద్యాధికారి నాగరాజు యాదవ్, వైద్య సిబ్బంది నూర్జాహాన్, హారీఫ్ పాల్గొన్నారు.

కుక్కకాటుపై అవగాహన

కల్వకుర్తి టౌన్: కుక్కకాటు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సత్యం అన్నారు. సోమవారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుక్కకాటు వేస్తే భయాందోళనలకు గురికాకుండా వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి వైద్యుడి సలహా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సర్దార్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ శివ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణికి గైర్హాజరు

పెద్దకొత్తపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. తహసీల్దార్ శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్ చెన్నయ్యలు మాత్రమే హాజరయ్యారు. కల్వకోల్‌కి చెందిన రైతు బాలస్వామి సర్వే నంబర్ 278లో 28 గుంటల భూమిని గత 45 ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్నాడు. అయితే 2010లో బాలస్వామి పేరు మీద ఉన్న భూమిని ఇతరులకు మార్పిడి చేసినట్లు రైతు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ విషయంపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌తో విచారణ చేయించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

కొనసాగుతున్న 'కంటి వెలుగు'


మహిళకు అద్దాలు ఇస్తున్న వైద్య సిబ్బంది

తెలకపల్లి: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతున్నాయి. సోమవారం బండపల్లిలో కంటి వె లుగు వైద్య శిబిరాన్ని సర్పంచ్ మంద స్రవంతి ప్రారంభించారు.

ఉప్పునుంతల: గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు సూచించారు. సోమవారం మండలంలోని కాంసానిపల్లి తండాలో ప్రారంభించిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు.

తాడూరు: మండలంలోని ఇంద్రకల్, తుమ్మలసూగూరు గ్రామాలలో సోమవారం రెండు పరీక్షా కేంద్రాల్లో 331 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ సంతోష్ అభిరాం, డాక్టర్ ఇస్మాయిల్, డాక్టర్ శివశంకర్‌లు తెలిపారు.

ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం


తాడూరులో మాట్లాడుతున్న భుజంగరావు

తాడూరు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఎస్టీయూ బలపరిచిన అభ్యర్థి భుజంగరావు సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. పర్వత్‌రెడ్డి, నాయకులు ఈశ్వరయ్య, రమేశ్, మురళీ, కర్ణాకర్‌రెడ్డి, శ్రీనివాస్ చారి, రామేశ్వర్‌రావులు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ప్రభుత్వ విద్యా సాధనకై పనిచేస్తున్నామని డాక్టర్ శివార్చక విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం పాఠశాలలను ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులు భా స్కర్, వెంకటయ్య, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

బిజినేపల్లి: ఎస్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించామని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.పర్వత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో ఎస్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి భుజగరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి రమేష్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, సురేష్ బాబు, బాలస్వామి, వెంకటస్వామి పాల్గొన్నారు.

పన్ను వసూళ్లకు ప్రత్యేక కౌంటర్లు

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ఆస్తిపన్ను వసూలుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లుగా మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఒక్కో వార్డులో ఎంపిక చేసిన ప్రాంతాలలో మున్సిపాలిటీ బిల్‌కలెక్టర్లు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రత్యేక కౌంటర్లు నేటి నుంచి మార్చి 20వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని సూచించారు.

చారకొండ: గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని ఎంపీడీఓ జయసుధ అన్నారు. మండలంలోని జేపల్లి, గోకారం గ్రామాలను ఆమె సందర్శించారు

విద్యార్థినులకు అభినందన

కందనూలు: ఉమ్మడి జిల్లాలోని జడ్చర్లలో ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ ఇన్విటేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలో జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభకనబరిచారు. కటాస్ విభాగంలో శ్రావణి, యామిని 2 బంగారు పతకాలు, అను, ప్రియాంక వెండి, సౌమ్య, పావని రజత పతకాలు సాధించారని కోచ్ వాజిద్‌అలీ సోమవారం తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను హెచ్‌ఎం మొహమ్మద్ సిద్ధిఖ్ హుస్సేన్, ఉపాధ్యాయులు ఖాజా సలీం, వెంకటరెడ్డి, బాలరాజు, కొండారెడ్డి, మాస్టర్ సయ్యద్ ఖలీల్ అభినందించారు.


విద్యార్థినులను అభినందిస్తున్న పాఠశాల అధ్యాపక బృందం, మాస్టర్లు

తడి, పొడి చెత్తను వేరు చేయాలి

తెలకపల్లి: తడి, పొడి చెత్తను వేరు చేయాలని టీఓటీ శిక్షకులు ఎస్బీఎం జిల్లా కోఆర్డినేటర్ ఊశన్న, డీఎల్‌పీఓ రామ్మోహన్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని దాసుపల్లిలో రైతువేదికలో సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు వీఓఏలకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఎస్బీఎంలో భాగంగా గ్రామాల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు, డీఎల్‌పీఓ రామ్మోహన్‌రావు, ఊశన్న, ఎంపీడీఓ చెన్నమ్మ, ఎంపీఓ వెంకటయ్య, ఏపీఎం రాములు, నిరంజన్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


కనీస వేతనం చెల్లించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ఐకేపీలో విధులు కొనసాగిస్తున్న వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాన్ని అమలు చేయాలని వీఓఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య, నాయకులు వెంకటస్వామి, రామస్వామి, కృష్ణవేణి, సుగుణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కల్వకుర్తిరూరల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ నియోజకవర్గ నాయకుడు దుర్గాప్రసాద్ కోరారు. సోమవారం పట్టణంలోని హనుమాన్‌నగర్ కాలనీలో శక్తికేంద్రాల కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నర్సింహ, రాఘవేందర్‌గౌడ్, రవిగౌడ్, విజయ్, శ్రీధర్, అంజి, సాయి తదితరులు పాల్గొన్నారు.

మహిళా విశ్వబ్రాహ్మణ జిల్లా అధ్యక్షురాలిగా తేజస్విని



అచ్చంపేట రూరల్: మహిళా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మసంఘం జిల్లా అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన చేపూరి తేజస్వినిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు చిలుకూరి లక్ష్మి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లలిత, ప్రధాన కార్యదర్శిగా గన్నోజు సుధారాణి, కోశాధికారిగా సరస్వతి, ఉపాధ్యక్షురాళ్లుగా వరలక్ష్మి, సునీత, పద్మ, శ్రీలతను ఎన్నుకున్నారు.

పుస్తకాల పంపిణీ

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ఆల్ ఇన్ వన్ పుస్తకాలను బీఆర్ఎస్ నాయకుడు సురేశ్ పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుతున్న 73 మంది విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. శేఖర్ చౌహాన్, గణేశ్ , లింగమయ్య గౌడ్, రాములు, రమేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

భక్తిభావంతో మెలగాలి

కల్వకుర్తిరూరల్: ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వంశీచందర్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని వెంకటాపూర్‌లో జరుగుతున్న బీరప్ప పండుగ ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, అనిల్ గౌడ్ పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు చర్యలు

వెల్దండ: మండల వ్యవసాయ అధికారిణి మంజుల సోమవారం రైతుల పొలాలను పరిశీలించి వరిపంటలకు సోకిన తెగుళ్లను గుర్తించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వాతావరణంలో మార్పులతో ఎప్పుడు లేనివిధంగా వరి పంటలకు తెగుళ్ల వస్తున్నట్లు గుర్తించామన్నారు. రైతులు పంటలకు వచ్చిన తెగుళ్లను గుర్తించి వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండి పంటలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు సురేష్‌గౌడ్, గణేష్, రైతులు ఆనంద్, లింగారెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

పనులు నాణ్యతగా చేపట్టాలి

వెల్దండ: మండల పరిధిలోని కేస్లీతండాలో సోమవారం సర్పంచ్ బుజ్జి సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులతో తండాలో సీసీరోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తండాలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, బీఎంసీయూ అధ్యక్షుడు శ్రీనునాయక్, నాయకులు ఉన్నారు.

సమాచారం లేకుండా నియామకం సరికాదు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో సోమవారం వీఆర్ఏల సమావేశం నిర్వహించారు. అయితే రెండు రోజుల క్రితం వీఆర్ఏల తెలంగాణ సాధన సమితి జేఏసీ రాష్ట్ర నూతన చైర్మన్ విజయ్‌ను ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీని తాను అంగీకరించడం లేదని ఎవరికి సమాచారం లేకుండా కొత్త కమిటీలు వేయడం సరికాదన్నారు. గతంలో ఉన్న చైర్మన్ రాజన్న ఉండాలని మండలానికి చెందిన 27 మంది వీఆర్ఏలు తీర్మానించారు.

కాంగ్రెస్‌లో చేరిక

అమ్రాబాద్: బీఆర్ఎస్‌కి చెందిన పదర మండలం చిట్టంకుంటకి చెందిన్ సుమన్ సోమవారం మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు ఆయన శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రామలింగయ్యయాదవ్, సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

నాగర్‌కర్నూల్ రూరల్: పేదలకు ఏ రకంగానూ ఉపయోగపడని కేంద్ర బడ్జెట్‌ను వెంటనే సవరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాసులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆడపిల్ల జన్మిస్తే బ్యాంకులో రూ. 3,116 జమ


చెక్కులు అందజేస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ

మన్ననూర్: ఆడపిల్ల జన్మిస్తే వారి పేరు మీద బ్యాంకులో రూ. 3,116 జమచేస్తానని గ్రామస్తులకు ఇటీవల ఎంపీటీసీ ఇచ్చిన హామీని నెరవేర్చాడు. వివరాల ప్రకారం.. వటువర్లపల్లి, దోమలపెంట, ఈగలపెంట, పాతాలగంగ గ్రామాలలో ఎంపీటీసీగా బెజ్జం మల్లికార్జున్ ఎన్నికయ్యారు. ఆడపిల్ల పుడితే భారంగా భావించవద్దనే భావన ప్రజల్లో కల్పించాలనే సదుద్దేశ్యంతో రూ. 3,116 అందజేస్తానని ఆయన గత నెలలో ప్రకటన చేశాడు. ఈ క్రమంలో దోమలపెంటకు చెందిన సల్మాన్ దంపతులకు ఆదివారం రాత్రి కవల పిల్లలు జన్మించారు. దీంతో అమ్రాబాద్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పర్యటిస్తున్న క్రమంలో దోమలపెంటకు విచ్చేసిన జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.3,116 చొప్పున ఇద్దరు కవలలకు బ్యాంకులో డిపాజిట్ చేసిన రెండు బాండ్లను తండ్రి సల్మాన్‌కు అందజేశారు. అనంతరం వైస్‌ఎంపీపీ ప్రణిత, సంబు శోభ, మన్ననూర్ ఎంపీటీసీ బాలమ్మ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు కాంగ్రెస్ నాయకులు పంబలి బుచ్చయ్య, మోయిజొద్దీన్, గురువయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

వెల్దండ: మండల పరిధిలోని అజిలాపూర్‌కి చెందిన కుమార్‌కు సోమవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.60వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రమేష్‌గౌడ్, చందుగౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, జగన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

నేడు ఆలయ కమిటీ ఎన్నిక

అచ్చంపేట రూరల్: పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాభివృద్ధిలో భాగంగా ఈనెల 28న మంగళవారం నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీ ఏర్పాటు అనంతరం భోజన వసతి ఉంటుందని, విశ్వబ్రాహ్మణ బంధువులందరూ హాజరు కావాలని కోరారు.

బీరప్ప ఉత్సవాలు

కల్వకర్తిరూరల్: మండలంలోని వెంకటాపూర్‌లో సోమవారం నిర్వహించిన బీరప్ప కల్యాణోత్సవంలో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని మార్చాలకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నిజాముద్దిన్‌ను రాఘవేందర్‌రెడ్డి పరామర్శించారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

వెల్దండ: మండల పరిధిలోని గుండాలలో శ్రీఅంబా రామలింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధికెక్కిన కోనేరులో పుణ్యస్నానాలను ఆచరించి శివుడికి అభిషేకాలు చేశారు. ప్రతి ఏడాది ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా నాకబలి కార్యక్రమాన్ని వేదమంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు చిన్నజంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాలస్వామిశర్మ, కృష్ణయ్యశర్మ, సురేష్‌శర్మ, నరహరిశర్మ, వీరేశంశర్మ, సంతోష్‌శర్మ, శివశర్మ, ఆలయ భక్తబృందం కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

'సీపీఎం' నిరసన

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని గ్రంథాలయం దగ్గర సీపీఎం జాతీయ కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా సోమవారం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా నాయకుడు ఈశ్వర్ , కురుమయ్య, హనుమంతు, గోపాల్, లక్ష్మయ్య, విష్ణులు పాల్గొన్నారు.